సాక్షి
జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం | 26 | జనవరి | 2024

I

ప్రతిభకు గుర్తింపు
- టీఎస్ఎస్పీ ఏఆర్ఎస్సైకి ఎంఎస్ఎం అవార్డు
- కమలాపూర్ మండలవాసికి ఐపీఎం పురస్కారం

యథేచ్ఛగా జీరో దందా
- ఏనుమాముల మార్కెట్‌లో పడిపోతున్న మిర్చి ధరలు

ఆలయాల్లో చోరీల ముఠా అరెస్టు
- 268 కిలోల దేవతామూర్తుల పంచలోహ విగ్రహాలు, నగదు స్వాధీనం

వెయ్యేళ్లు నిలిచేలా కల్యాణ మండపం
- ప్రారంభానికి ప్రధాని మోదీ వచ్చే అవకాశం
- కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్ యదుబిర్‌సింగ్ రావత్



- వివరాలు IVలో▸

న్యూస్‌రీల్

కలెక్టర్‌కు అవార్డు



భూపాలపల్లి అర్బన్: జిల్లాలో శాసన సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ భవేష్‌మిశ్రాకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అవార్డును అందజేశారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను అందజేసి అభినందనలు తెలిపారు.

జూట్ బ్యాగుల తయారీ శిక్షణ




భూపాలపల్లి అర్బన్: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎం ఈమైక్రోస్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో ఏరియాలో ఉచిత జూట్ బ్యాగుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఏరియా సింగరేణి సేవా సమితి భవనంలో గురువారం ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మాధవి, ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. 45 రోజుల పాటు రోజుకు ఎనిమిది గంటలు ప్రాక్టికల్, థియరీ రూపంలో 25మంది బ్యాచ్ చొప్పున శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షకురాలు లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి తుకారాం, డీవైపీఎం శ్యాం ప్రసాద్, లేడీస్ క్లబ్ సభ్యురాలు భాను ప్రసాద్, సేవా సభ్యులు పాల్గొన్నారు.

తూనికల, కొలతల శాఖ అధికారుల తనిఖీ



భూపాలపల్లి అర్బన్: జిల్లాకేంద్రంలోని వార సంతలో గురువారం జిల్లా తూనికల, కొలతల అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో వివిధ దుకాణాల్లోని తూకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్రాసులు, తూకం రాళ్లను రెన్యూవల్ చేసుకొని ముద్రలు వేయించుకోవాలన్నారు. కొనుగోలుదారులకు సరైన ధరలోనే అమ్మకాలు చేపట్టాలని సూచించారు. తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ హఫీజ్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో వృద్ధుడి హల్‌చల్



టేకుమట్ల: మండలకేంద్రానికి చెందిన ఓ వృద్ధుడు మద్యం మత్తులో బుధవారం రాత్రి హల్‌చల్ చేశాడు. రోడ్డులో ప్రయాణిస్తున్న ఓ లారీకి అడ్డుగా నిలబడడంతో లారీ డ్రైవర్ చేసేదేంలేక నిలిపేశాడు. దాంతో మరింతగా రెచ్చిపోయి లారీ బంపర్‌పై నిల్చుని కేకలు వేశాడు. డ్రైవర్ కాసేపు లారీని నిలిపాడు. అనంతరం లారీ దిగి లారీకి అడ్డుగా పడుకోవడంతో స్థానికులు అతన్ని పక్కకు తీసుకెళ్లారు. దీంతో లారీ అక్కడి నుండి వెళ్లిపోయింది.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాలు



రేగొండ: అసెంబ్లీ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన ఉద్యోగులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సన్మానించారు. ప్రశంసపత్రం, నగదు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన ఉత్తమ బీఎల్‌ఓ సూపర్‌వైజర్‌లుగా పకిడే రాజయ్య, పొనగంటి రమేష్ ఉత్తమ బీఎల్‌ఓలుగా పంచాయతీ కార్యదర్శి మాలతి, అంగన్‌వాడీ టీచర్లు రజియా, లలిత, కారోబార్ రమేష్ ఉన్నారు. వీరిని జిల్లా ట్రెసా సంఘం అధ్యక్షుడు మార్క రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రజాక్ అభినందనలు తెలిపారు.

పౌరాణిక నాటకాలకు ఆదరణ

ఊరూరా రామాయణం నాటిక ప్రదర్శనలు
- ఐదు రోజుల పాటు వీక్షించడానికి పెరిగిన క్రేజీ
- వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్ రీల్స్‌కు దీటుగా..



శ్రీరాముడు, సీతా పాత్రల్లో రామాయణం కళాకారులు

కాళేశ్వరం: సాంకేతిక రంగంలో దినదినం అభివృద్ధి చెందుతున్న క్రమంలో పౌరాణిక నాటకాలకు ఆదరణ కోల్పోయింది. రానురాను ఇప్పటితరం యువత టీవీల్లో, సోషల్‌మీడియాలో చూస్తే తప్ప వారికి తెలిసే పరిస్థితి లేదు. కానీ ప్రస్తుతం జిల్లాలో కొంత మంది కళాకారులు పౌరాణిక నాటక ప్రదర్శనలు ఇస్తూ ఇప్పటితరానికి రామాయణం కథను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నారు. కళాకారులు వారి పాత్రలకు న్యాయం చేస్తున్నారు. ఈ పౌరాణిక నాటక ప్రదర్శన చూసేందుకు యువతలో యమ క్రేజీ పెరిగింది. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈనెల 20నుంచి 25వరకు నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం నాటక ప్రదర్శనకు తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా హాజరై విజయవంతం చేశారు.

రామాయణంపై మక్కువతో..

శ్రీరామ భక్తులు రామాయణంపై ఇష్టంతో కాళేశ్వరంలో 30మంది వరకు 2నెలలుగా పద్యాలు, కృత్యాలను, నాటకాన్ని అభ్యసించారు. గురువు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. దీంతో ఐదు రోజుల పాటు వివిధ పాత్రల్లో తమదైనశైలిలో నాటక ప్రదర్శన ఇచ్చారు. ఐదు రోజుల్లో పాత్రల పరిచయం, ఆలీసుగ్రీవుల యుద్ధం, శ్రీరామ వనవాసం, లంక దహనం, చివరి రోజు శ్రీరామపట్టాభిషేకం తదితర ఘట్టాలతో నాటకాన్ని రక్తి కట్టించి మెప్పించారు.

పక్కనపెట్టి..

వాట్సాప్, యూట్యూబ్, ఫేస్‌బుక్, రీల్స్, ఇన్‌స్టాగామ్, ట్విట్టర్ తదితర సోషల్ మీడియాలో చురుకుగా ఉండే యువత.. ఐదు రోజుల పాటు రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు అన్నింటినీ పక్కనపెట్టి నాటకాన్ని తిలకించారు. రామాయణం నాటకంలో ప్రతీ పాత్రకు కళాకారులు జీవం పోశారు. రోజుకు సుమారు వెయ్యి నుంచి రెండువేల మంది వరకు నాటకాన్ని వీక్షించారు. నాలుగేళ్లుగా పౌరాణిక నాటకంపై ప్రజల్లో ఆదరణ పెరిగిందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

శ్రీరాముడిపై ఇష్టంతో..



హనుమంతుడి పాత్ర వేయడం ఇష్టం. గతంలో కూడా హనుమంతుని పాత్ర వేసి మెప్పించాను. శ్రీరాముడిపై ఇష్టంతో పాత్రకు న్యాయం చేశాను. ప్రస్తుతం జనం ఆదరణ చూసి మరింత మంచిగా చేయాలనిపించింది. రోజుకు వెయ్యిమందికిపైగా చూడటానికి వచ్చారు. ప్రతి పాత్రదారుడు పాత్రకు న్యాయం చేశారు.

- నాగుల శంకర్, హనుమాన్ పాత్రధారుడు, కాళేశ్వరం

రామాయణంపై ఆదరణ..



2019 సంవత్సరం నుంచి సొంతంగా రామాయణం పౌరాణిక నాటకాన్ని గురువుగా శిక్షణ ఇచ్చి ప్రదర్శించడం ప్రారంభించాను. గతంలో ఆదరణ లేదు. నాలుగైదేళ్ల నుంచి ఆదరణ బాగా పెరిగింది. ఏడాదికి మూడు ప్రదర్శనలు ఇస్తాను. ప్రతి గ్రామంలో ప్రదర్శన చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రదర్శన ఘట్టం పూర్తికావడానికి శ్రీరాముని కృప కూడా అవసరం. ప్రభుత్వం తమ నాటక ప్రదర్శన కళాకారులను గుర్తించాలి.

- అశోక్‌కుమార్, గురువు, గంగారం

వైద్యారోగ్యశాఖకు జాతీయ అవార్డు

- రాష్ట్రంలో మొదటి స్థానంలో జిల్లా
- జాతీయ నాణ్యతా ప్రమాణాలు భేష్



అవార్డు అందుకుంటున్న డీఎంహెచ్‌ఓ

భూపాలపల్లి అర్బన్: వైద్య ఆరోగ్యశాఖ జాతీయ నాణ్యతా ప్రమాణాల్లో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. జాతీయ అవార్డును గురువారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ, కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్‌కు అందజేశారు. జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లలో 87.5శాతం నాణ్యతా ప్రమాదాలు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. కాటారం, రేగొండ, ఆజాంనగర్, మొగుళ్లపల్లి పీహెచ్‌సీలు, చిట్యాల సీహెచ్‌సీ, మీనాజీపేట, ధన్వాడ, జంగేడు, బయ్యారం, కనకనూరు, గిద్దెముత్తారం, గొల్లబుద్దారం హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లు జాతీయ నాణ్యతా ప్రమాణాలకు ఎంపికయ్యాయి. కలెక్టర్ భవేష్‌మిశ్రా ఆదేశాల మేరకు వైద్యారోగ్య నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిపినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ మేరకు జిల్లా క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భానుకుమార్, వైద్యాధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ కొమురయ్య, డాక్టర్ శ్రీదేవి, పీఓలు డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ అన్వేషిని, డీపీఓ చిరంజీవి, డీడీఎం మధు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు



ఏర్పాట్లు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

భూపాలపల్లి అర్బన్: జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలో నేడు(శుక్రవారం) నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. అంబేడ్కర్ స్టేడియంలో జరిగే వేడుకల్లో కలెక్టర్ భవేష్‌మిశ్రా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందుకు ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు.

కార్యక్రమ వివరాలు..

ఉదయం 8.55 గంటలకు ఎస్పీ కిరణ్‌ఖరే, 8.58గంటలకు కలెక్టర్ భవేష్‌మిశ్రా అంబేడ్కర్ స్టేడియానికి చేరుకుంటారు. 9గంటలకు జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించి మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొని పరేడ్ నిర్వహిస్తారు. 9.20 గంటలకు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన అనంతరం 9.35 గంటలకు స్వాతంత్ర సమరయోధులను సన్మానిస్తారు. 9.45గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభిస్తారు. 10.15గంటల నుంచి జిల్లా ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేసి 11గంటలకు ముగించనున్నారు.

ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాల విడుదల




ఫలితాలను విడుదల చేస్తున్న కేయూ పరీక్షల నియంత్రణాధికారి పి.మల్లారెడ్డి

కేయూ క్యాంపస్ : హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీఏ ఆనర్స్, బ్యాచులర్ ఆఫ్ ఒకేషనల్ కోర్సుల సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం విడుదల చేశారు. గత నెలలో నిర్వహించిన ఆయా పరీక్షల ఫలితాలను కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య విడుదల చేశారు. మొదటి సెమిస్టర్ పరీక్షలకు 1,172 మంది విద్యార్థులు హాజరుకాగా.. 64 మంది (39.59 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మూడో సెమిస్టర్ పరీక్షలకు 1,006 మంది హాజరుకాగా.. 423 మంది (42.05 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఐదో సెమిస్టర్ పరీక్షలకు 780 మంది హాజరుకాగా.. 492 మంది (63.08 శాతం) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల పరీక్షల నియంత్రణాధికారి రాజు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళాదేవి, పరీక్షల విభాగం అధికారులు గిరిప్రసాద్, ఆదిరెడ్డి, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కార్డన్‌సెర్చ్

అదనపు ఎస్పీ నరేష్‌కుమార్



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ నరేష్ కుమార్



పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

భూపాలపల్లి అర్బన్: నేరాల నియంత్రణకు కార్డన్ సెర్చ్ కీలమని అదనపు ఎస్పీ నరేష్‌కుమార్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి జయశంకర్ విగ్రహం వరకు గురువారం ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 80మంది పోలీసులు గురువారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధృవ పత్రాలు లేని 48 ద్విచక్ర వాహనాలు, 40 లీటర్ల మద్యం, 28 లీటర్ల గుడుంబా, నంబర్ ప్లేట్ లేని 40 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సంబంధిత వాహనాల యజమానులు ధ్రువపత్రాలను పోలీస్‌స్టేషన్‌లో చూపించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారన్నారు. నేరాల నియంత్రణ కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడంలో రాజీపడేది లేదన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా నేరస్తులు ఆశ్రయం పొందితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మత్తుకు బానిస కావొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ రాములు, చిట్యాల సీఐ వేణుచందర్, భూపాలపల్లి ఎస్సైలు శ్రావణ్, సంధ్యారాణి, శ్రీనివాస్, వివిధ మండలాల ఎస్సైలు సాంబమూర్తి, రవికుమార్, మాధవ్, రమేష్, సుధాకర్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

భూపాలపల్లి అర్బన్: జిల్లాకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని పుచ్చలపల్లి సుందరయ్యనగర్‌లో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకున్న పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. నిలువ నీడ లేని నిరుపేదలు ఇంటి స్థలాల కోసం జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజయ్య, రాజేందర్, రాజయ్య, రజనీకాంత్, దేవేందర్, శ్రీకాంత్, ప్రీతి పాల్గొన్నారు.

ఇటీవల అయోధ్యలో ప్రదర్శన ఇస్తున్న గడ్డం సమ్మయ్య కళాకారుల బృందం



వికసించిన పల్లెపద్మం

చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ

- అవార్డు ప్రకటించడంపై కళాకారుల సర్వత్రా హర్షం
- ఇప్పటికే హంస కళారత్న అవార్డు సొంతం
- మొత్తం19వేల ప్రదర్శనలు ఇచ్చిన సమ్మయ్య బృందం
- ఇటీవల అయోధ్య బాలరాముడి ప్రతిష్టలోనూ ప్రత్యేక ప్రదర్శనలు



కేసీఆర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న సమ్మయ్య (ఫైల్)

దేవరుప్పుల: మారుమూల పల్లెలో పద్మం వికసించింది. సమాజ హితం...సామాజిక వృత్తి పరిరక్షణ దిశలో పద్నాలుగో ఏట సాంస్కృతిక రంగంలో అడుగిడిన గడ్డం సమ్మయ్య చిరకాల స్వప్నం.. యాభై నాలుగేళ్ల కళాపయనంలో నెరవేరింది. తన కులవృత్తి చిందు యక్షగానానికి పద్మశ్రీ పురస్కారం దక్కింది. మరుగున పడిపోతున్న కళకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడంతో పల్లెకళాకారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లె వాసి, చిందు సామాజిక వర్గానికి చెందిన యక్షగాన కళాకారులు గడ్డం చండికాంబ, రామస్వామికి 1956 జనవరి 1న సమ్మయ్య జన్మించారు. ఆరో తరగతి వరకు చదువుకున్న సమ్మయ్య తండ్రినుంచి కులవృత్తి వారసత్వాన్ని తీసుకున్నారు. పద్నాలుగో ఏట బాల నటుడిగా రంగంలోకి దిగారు. ఈయనకు భార్య శ్రీరంజని, ముగ్గురు కొడుకులు సోమరాజు, హమగిరి, మురళీకృష్ణ ఉన్నారు. వీరు సైతం ఇదే రంగంలో రాణిస్తున్నారు. గడ్డం సమ్మయ్య తొలుత తన తండ్రి పర్యవేక్షణలో లోహితస్య, ప్రహ్లాద, సిరియాల, బాలివర్ధి కృష్ణ వంటి పాత్రల్లో బాలనటుడిగా రాణించారు. మహాభారతం, రామాయణం యక్ష గాన కళాప్రదర్శనలు ఇచ్చారు. 25 ఏటనుంచి సత్యహరిశ్చంద్ర, కీచకుడిగా, కర్ణ, శ్రీకృష్ణుడు, అర్జునుడు, రావణబ్రహ్మ, శ్రీరాముడి పాత్రలో నటిస్తూ తనకంటూ గుర్తింపు పొందారు. దీనికి సరిసమానంగా రచయితగా, జానపద గాయకుడిగా తన బృందానికి దర్శకత్వం వహిస్తూ తెలుగు రాష్ట్రాలతోపాటు జాతీయ స్థాయిలో అనేక ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు, పురస్కారాలు పొందారు.



19వేల వరకు ప్రదర్శనలు..

1985 నుంచి 2011 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో డీపీఆర్‌ఓ పర్యవేక్షణలో అక్షరాస్యత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ నియంత్రణ, ఎయిడ్స్ నిర్మూలన వంటి సమాజ హిత అంశాలపై 19వేల ప్రదర్శనలు ఇచ్చారు. ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌తోపాటు దాసరినారాయణరావు దర్శకత్వంలో వచ్చిన సమ్మక్క, సారలమ్మ సినిమాలో సైతం తమ ప్రదర్శనలు ఇచ్చి తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక విభాగం పక్షాన ఇతర రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చి అగ్రభాగాన నిలిచారు. ఈ క్రమంలోనే 2009లో హంస అవార్డు, కళారత్న బిరుదులు అందుకున్నారు. 2017లో అప్పటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎక్స్‌లెన్స్ అవార్డు పొందారు. 2022లో ఆజాదీకా అమృత్ మహోత్సవ పురస్కారం లభించింది. ఇలా తన 54 ఏళ్ల సాంస్కృతిక కళారూపాలను భవిష్యత్ తరాలకు పదిలంగా ఉంచేందుకు తన కవితా రచనలతో చిందుల హంస పేరిట పుస్తకాన్ని ముద్రించారు. ఇటీవల అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా వీరి బృందానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. అక్కడికి తరలివెళ్లిన వీరు రెండు రోజులపాటు తమ యక్షగాన కళారూపాలను ప్రదర్శించి అలరించారు.

మురిసిపోయిన అప్పిరెడ్డిపల్లె

మారుమూల పల్లె అప్పిరెడ్డిపల్లె ఇప్పుడు మురిసిపోతోంది. విశాలమైన భారత్‌లో తమ గ్రామ కళాకారుడికి పద్మశ్రీ పురస్కారం రావడంతో పల్లె కళాకారులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిన్నతనం నుంచి తన కళారూపాలతో నిత్యం తిరిగే సమ్మయ్యకు అరుదైన విశిష్ట అవార్డు రావడం పట్ల సాంస్కృతిక రంగాలకు నిలయమైన ఓరుగల్లు చిందులేస్తోంది.

పాలకుర్తి ప్రాంతానికి పద్మశ్రీ రావడం హర్షణీయం

పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయం. గ్రామీణ కళారూపాలకు జీవం పోసి దేశవ్యాప్తంగా పేరుతెచ్చేలా పాటుపడిన సమ్మయ్య కృషి చరిత్రలో నిలుస్తుంది.

- మామిడాల యశస్వినిరెడ్డి, ఎమ్మెల్యే, పాలకుర్తి

అడవుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



గొంతెమ్మ గుట్టను పరిశీలిస్తున్న డీఎఫ్‌ఓ వసంత

కాటారం: అడవుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా అటవీశాఖ అధికారి వసంత తెలిపారు. ప్రతాపగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ప్లాంటేషన్, గొంతెమ్మ గుట్టను గురువారం డీఎఫ్‌ఓ పరిశీలించారు. ప్లాంటేషన్‌లో మొక్కల పెంపకం, అడవుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల ద్వారా ఆరాతీశారు. వన్యప్రాణులు, అడవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ సిబ్బందికి సూచించారు. వేసవిలో అడవుల్లో జరిగే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ, నాయక్‌పోడ్ సంఘాల నాయకులు లక్ష్మిదేవర జాతర అభివృద్ధికి సహకరించాలని డీఎఫ్‌ఓను కోరగా అడవులకు హాని కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ వజ్రారెడ్డి, కాటారం ఇన్‌చార్జ్ రేంజర్ కిరణ్‌కుమార్, ఎఫ్‌ఎస్‌ఓలు అంజయ్య, చంద్రశేఖర్, అర్చన, సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరికి హారతి



గోదావరినదికి హారతి ఇస్తున్న అర్చకులు

కాళేశ్వరం: త్రివేణి సంగమ గోదావరి నదికి అర్చకులు గురువారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి హారతి ఇచ్చారు. కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజున గోదావరినదికి హారతి ఇస్తున్నారు. గోదావరిమాతకు చీర, సారె, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అర్చకులు ప్రశాంత్‌శర్మ, బైకుంఠపాండా, రామకృష్ణ, పవన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మేధా కంటి ఆసుపత్రి
MEDHA
75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
ఉచిత కంటి చెకప్
ఫిబ్రవరి 10వ తేది వరకు
సీనియర్ సిటిజన్స్ (60 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి)
డా. అంద్యాల పావని రెడ్డి
M.S. (Ophthalmology)
Consultant Retinal Surgeon
www.medhaspeciality.com
9966909020 / 9966909030

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
26th HAPPY REPUBLIC DAY
హన్మకొండ జిల్లా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
డా॥ శ్రీనివాస్ రావు, M.B.B.S
మెడికల్ ఆఫీసర్
మరియు సిబ్బంది
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
గ్రా., మం: ఐనవోలు, జి: హన్మకొండ

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
సహృదయ వృద్ధ ఆశ్రమం
A/c & Non A/c
హైద్రాబాద్, వరంగల్
విశ్రాంతి ఉద్యోగులు, వృద్ధులు
పేషంట్లకు విశాలమైన భవనం
ప్రశాంత వాతావరణం
24 గం॥ ఆయా, నర్సు-
డాక్టర్ సేవలు కలవు
నోట్: ఆయాలు స్త్రీ/పు) కావలెను
9701046223

75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
వరంగల్ ఉమ్మడి జిల్లా మా కస్టమర్లకు, ప్రజలకు, మిత్రులకు, బిల్డర్లకు మరియు శ్రేయోభిలాషులకు
RACHANA TOWNSHIP
RC RAO HOMES
2 BHK - 10 Flats
3 BHK - 35 Flats
DREAM HOMES
APARTMENTS
TS RERA
VINAYAKA DEVELOPERS
2X3 BHK
Luxury Apartments
@Indira Nagar, Hanamkonda.
AMOGH HOMES
Near Mettugutta Arch, Madikonda
అందరికీ అందుబాటు ధరలలో ఫ్లాట్లు అమ్మబడును
KOKKIRALA RAVINDER RAO
Managing Director
Developed by
SANJANA Real Estate & Developers
SWAPNASRI HOMES
సంజన కన్‌స్ట్రక్షన్స్
సంజన ఇన్‌ఫ్రా డెవలపర్స్
రచన టౌన్‌షిప్
+91 9390102976

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

జేఎల్‌ఎం పోస్టుల భర్తీకి శ్రీకారం..

2018 ఫిబ్రవరిలో 2,553 వేకెన్సీలకు నోటిఫికేషన్

- ఇప్పటికే మూడు దశల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి
- మిగతా పోస్టులను భర్తీ చేయాలని కోర్టుకెళ్లిన అభ్యర్థులు
- హైకోర్టు ఆదేశంతో నాలుగో దశ నియామక ప్రక్రియ చేపట్టనున్న అధికారులు



హన్మకొండ : టీఎస్ ఎన్పీడీసీఎల్‌లో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్ (జేఎల్‌ఎం) పోస్టుల భర్తీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో చేపట్టిన మూడో దశ నియామక ప్రక్రియలో మిగిలిన పోస్టుల భర్తీకి మరోసారి పోల్ క్లయింబింగ్ టెస్ట్‌కు యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. 2018 ఫిబ్రవరిలో 2553 జూనియర్ లైన్‌మెన్ పోస్టులకు యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో పూర్వ వరంగల్ సర్కిల్‌లో 575, ఆదిలాబాద్‌లో 439, కరీంనగర్‌లో 674, ఖమ్మంలో 365, పూర్వ నిజామాబాద్ సర్కిల్‌లో 500 పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించి, ఇందులో మెరిట్ సాధించిన అభ్యర్థులకు పోల్ క్లయింబింగ్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం పాసైన అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టారు. పోల్ క్లయింబింగ్ టెస్ట్‌కు పోస్టుకు ఒక్కరిని మాత్రమే పిలవడంతో స్తంభం ఎక్కకపోవడంతో కొందరు అనర్హత గురయ్యారు. మూడు దశల్లో టెస్ట్ నిర్వహించినా మరికొన్ని పోస్టులు ఖాళీగా మిగిలాయి. మూడు దశల్లో 2333 జేఎల్‌ఎం పోస్టులు భర్తీ చేయగా 220 పోస్టులు మిగిలాయి. దీంతో రాత పరీక్షలో ఆ తరువాత ర్యాంకు కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఖాళీలన్నీ అర్హత సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. యాజమాన్యం, అభ్యర్థుల వాదనలు విన్న హైకోర్టు నోటిఫికేషన్‌లో చూపిన ఖాళీలన్నీ అదే నోటిఫికేషన్‌తో పరీక్ష రాసి అర్హత సాధించిన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని తీర్పు ఇచ్చింది. దీంతో మిగిలిన 220 పోస్టులను భర్తీ చేసేందుకు టీఎస్ ఎన్పీడీసీఎల్ నాలుగో దశ పోల్ క్లయింబ్ టెస్ట్‌కు ముందుకు వచ్చింది. ఈ మేరకు పూర్వ జిల్లాల ఎస్ఈలకు ఎన్పీడీసీఎల్ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 1, 2 తేదీల్లో పోల్ క్లయింబింగ్ టెస్ట్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆయా పూర్వ సర్కిళ్ల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల మేరకు పోస్టుకు ఒక్కరి చొప్పున కాల్ లెటర్లు పంపించారు. అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పోల్ ఎక్కే పరీక్షకు రావాలని అధికారులు సూచించారు.

సెలక్షన్ కమిటీని ఏర్పాటు..

నియామకాలకు యాజమాన్యం సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. సీజీఎం స్థాయి అధికారిని అబ్జర్వర్‌గా నియమించింది. ఎంపిక కమిటీకి చైర్మన్‌గా పూర్వ జిల్లా హెడ్‌క్వార్టర్ ఎస్ఈ చైర్మన్‌గా, పర్సనల్ ఆఫీసర్ కన్వీనర్‌గా, సర్కిల్ కార్యాలయం డీఈ (టెక్నికల్), పూర్వ సర్కిల్ స్థాయిలోని సీనియర్ డీఈ సభ్యులుగా వ్యవహరిస్తారు. పూర్వ వరంగల్ సర్కిల్‌కు సీజీఎం ప్రాజెక్ట్స్ వి.మోహన్‌రావు, కరీంనగర్ సర్కిల్‌కు సీజీఎం హెచ్‌ఆర్‌డీ సి.ప్రభాకర్, ఖమ్మం సర్కిల్‌కు సీజీఎం ఆపరేషన్ కె.కిషన్, నిజామాబాద్‌కు సీజీఎం ఐపీసీ అండ్ రాక్ టి.మధుసూదన్, పూర్వ ఆదిలాబాద్ సర్కిల్‌కు సీఈ కన్‌స్ట్రక్షన్ కె.ఎన్.గుట్టను అబ్జర్వర్‌లుగా నియమించారు.

అభ్యర్థులకు సమాచారం పంపాం



ఎన్పీడీసీఎల్‌లో గతంలో ఎంపిక చేయగా మిగిలిన పోస్టులను హైకోర్టు ఆదేశాల మేరకు భర్తీ చేస్తున్నాం. అర్హులైన అభ్యర్థులకు పోల్ క్లయింబింగ్ టెస్ట్ నిర్వహించే ప్రాంతం, తేదీ, సమయంతో కూడిన సమాచారం ఉత్తరాల ద్వారా చేరవేశాం. సర్కిల్ కార్యాలయాల్లో అర్హులైన అభ్యర్థుల వివరాలు ప్రదర్శించాం. ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్తంభం ఎక్కే పరీక్షకు హాజరు కావాలి.

-వెంకటరమణ, ఎస్ఈ,హనుమకొండ

పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

దంతాలపల్లి : పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు, రూ. రెండు వేల జరిమానా విధిస్తూ మహబూబాబాద్ కోర్టు తీర్పు వెలువరించిందని ఎస్సై రమేష్‌బాబు గురువారం తెలిపారు. నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన ఆసోద యాకయ్య విద్యుత్ శాఖలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం మండలంలోని బొడ్లాడకు చెందిన ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధితురాలి తండ్రి అప్పటి ఎస్సై నందీప్‌కు ఫిర్యాదు చేశాడు. యాకయ్యపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. కోర్టులో హాజరుపర్చగా నేరం రుజువు కావడంతో నిందితుడు యాకయ్యకు మహబూబాబాద్ కోర్టు జడ్జి చంద్రశేఖర్‌ప్రసాద్ మూడేళ్ల జైలు, రెండు వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

దాడి ఘటనలో వ్యక్తికి మూడేళ్లు..

నర్సింహులపేట: దాడి ఘటనలో ఓ వ్యక్తికి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఇంటి ప్రహరీ విషయంలో 2015 సంవత్సరంలో నర్సింహులపేటకు చెందిన నెలకూర్తి బుచ్చిరెడ్డి, నెలకూర్తి మోహన్‌రెడ్డికి గొడవ జరిగింది. ఈ ఘటనలో మోహన్‌రెడ్డి.. బుచ్చిరెడ్డిని గాయపరిచాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గురువారం తొర్రూరు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా జడ్జి సరిత.. నిందితుడు మోహన్‌రెడ్డికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు.

రెడ్డి చికెన్ సెంటర్
కిషన్‌పుర, హన్మకొండ
Cell: 9989299661

ACTION INSTANT GEYSER
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
రూ.10/- ఖర్చుతో 100 కి.మీ. ప్రయాణించండి!
ప్రతిరోజు 5,000/- నుండి 50,000/- వరకు సంపాదించండి!
అడ్రస్: షట్టర్ నెం.6, KUDA కాంప్లెక్స్, అంబేడ్కర్ భవన్ ప్రక్కన, గోకుల్ నగర్, హన్మకొండ. సెల్: 8297013456

WE ARE HIRING!
Job Opportunities in Warangal
100 OPENINGS
Qualification
✓ 3+ years experience in any domain/field
✓ Excellent Communication skills
Perks / Benefits
✓ Salary - Best in the industry + incentives
✓ Medical Insurance
Interview Dates
29th Jan to 2nd Feb, 2024
5 PM to 8 PM
warangal@softpath.net
+91 93469 88743
SOFTPATH SYSTEM
OPTEVUS | WYDOR | Excel
Walk-In
1st and 2nd floor, Chaitanya (Deemed-to-be-University)
Jagruti Colony, Kishanpura, Hanamkonda, Warangal-506001, Telangana.

SAN MARIA HIGH SCHOOL
Senior Secondary School, Affiliated to CBSE - 3630311
6-2-7/1-1C, HYDERABAD ROAD, JANGAON, TS -506 167
WANTED TEACHERS
Applications are invited from qualified teachers to teach the following subjects for CBSE School
HIGH SCHOOL
• English • Hindi • Maths
• Science • Biology • Social
• Physical Education Teacher
• IIT -Maths • IIT- Physics
• IIT- Chemistry
Interested and eligible Candidates are invited to submit their applications along with Xerox copy of Certificates on or before 02-02-24. Demos and Interviews will be conducted on 10-02-24.
Cell: 7660990000, 7680813275
Sd/- Principal

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

- చెన్నారావుపేట మండలం జల్లి తండాలో ఘటన
- భర్తే చంపాడని మృతురాలి కుటుంబీకుల ఆందోళన



స్వరూప (ఫైల్)

చెన్నారావుపేట: భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి తండాలో గురువారం వెలుగులోకి వచ్చింది. నెక్కొండ సీఐ హథీరామ్ కథనం ప్రకారం.. తండాకు చెందిన జరుపుల ప్రవీణ్‌కు మగ్దుంపురం గ్రామానికి చెందిన భూక్య లాక, మల్లికాంబ దంపతుల కుమార్తె స్వరూప (40)తో 24 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, కూతురు ఉంది. వివాహం జరిగినప్పటి నుంచి ప్రవీణ్ రోజూ మద్యం సేవించి భార్యను వేధించేవాడు. ఈ క్రమంలో స్వరూప రెండుదఫాలు ఆత్మహత్యకు యత్నించింది. కుమారుడు వంశీ ఇటీవల ప్రేమ వివాహం చేసుకోగా ఈ విషయంలో కూడా స్వరూపను వేధించాడు. బుధవారం సాయంత్రం భార్యతో గొడవపడి చితకబాదాడు. దీంతో మనస్తాపానికి గురైన స్వరూప ఇంట్లో పురుగుల మందు తాగి అపస్మారకస్థితికి చేరుకుంది. కుటుంబీకులు గమనించి నర్సంపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి తల్లి మల్లికాంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హథీరామ్, ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు.

ప్రవీణే చంపాడని కుటుంబీకుల ఆందోళన..

తన కుమార్తె స్వరూపను నిత్యం వేధించేవాడని, బుధవారం రాత్రి కూడా చిత్రహింసలు పెట్టి చంపాడని ఆరోపిస్తూ మృతురాలి కుటుంబీకులు, బంధువులు గురువారం ప్రవీణ్ ఇంటి ఎదుట ఆందోళన చేశారు. స్వరూప శరీరంపై తీవ్రగాయాలు ఉన్నాయని, దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని ఇంటి వద్ద ఎక్కువ సమయం ఉంచకుండా నేరుగా శ్మశానవాటికకు తరలించి అంత్యక్రియలు పూర్తి చేశారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘటన..



చికిత్స పొందుతున్న వెంకటయ్య

మహబూబాబాద్ రూరల్ : వ్యవసాయ భూమి సమస్య విషయంలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. ఈ ఘటన బుధవారం మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగింది. గమనించిన పోలీసులు, స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి భార్య లక్ష్మి, కుమారుడు మహేందర్ కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన నూనె వెంకటయ్యకు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని విలేజి కేసముద్రం గ్రామ శివారులో ఇనాం కింద ఇచ్చిన ఎకరం మూడు గుంటల అసైన్డ్ వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమి వెంకటయ్య తండ్రి నర్సయ్యకు సంబంధించింది. ఆ భూమిలో వెంకటయ్య వ్యవసాయం చేస్తున్నాడు. 2009 వరకు వెంకటయ్య తండ్రి నర్సయ్య పేరుమీద భూమి రికార్డుల్లో ఉండగా 2010 నుంచి భూమిని ఆక్రమించిన వ్యక్తులు పేరుమీద రికార్డుల్లో చూపిస్తోంది. దీంతో ఆయన హనుమకొండకు చెందిన న్యాయవాది ఆర్.వెంకటేశ్వరరావు ద్వారా మహబూబాబాద్ కోర్టును ఆశ్రయించారు. ఆ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించగా మహబూబాబాద్ కోర్టులో భూ వివాద కేసు నడుస్తోంది. ఈ భూమిపై అప్పటి నుంచి కోర్టులో కేసు నడుస్తుండగా ఈ నెల 17వ తేదీన తీర్పు వచ్చింది. న్యాయవాది ఆర్.వెంకటేశ్వరరావు తనకు తీర్పు కాపీ ఇవ్వడం లేదని ఆరోపించారు. కోర్టులో భూ వివాద కేసు నడుస్తుండగా న్యాయం జరగపోవడంతో మనస్తాపం చెంది కోర్టు ఆవరణలో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. దీంతో వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఈ విషయమై న్యాయవాది ఆర్.వెంకటేశ్వరరావును వివరణ కోరగా తాను కోర్టు నుంచి మూడు సెట్లు తీర్పు కాపీలు తీసుకుని అందులో రెండు సెట్లు వెంకటయ్యకు ఇచ్చానని, అతడి వద్ద ఆ కాపీలు ఉన్నాయని, బాధితుడి ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

రైలు ఢీకొని కీమెన్ మృతి



రాజు(ఫైల్)

కాశిబుగ్గ : రైలు ఢీకొని కీమెన్ మృతి చెందాడు. ఈ ఘటన గురువారం చింతలపల్లి, వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య చోటుచేసుకుంది. వరంగల్ జీఆర్పీ సీఐ నరేష్ కథనం ప్రకారం వరంగల్ జిల్లా సంగెం మండలం ఎల్గూర్ రంగంపేటకు చెందిన వల్లెపు రాజు రైల్వే కీమెన్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా గురువారం ఉదయం వంచనగిరి రైల్వే గేట్ సమీపంలో మూడో లైన్ ట్రాక్ చెకింగ్ చేస్తుండగా పుష్‌పుల్ రైలు ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై డిప్యూటీ ఎస్ఎస్ ఫిర్యాదు మేరకు ఎస్సై ఐలయ్య కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించామని సీఐ తెలిపారు. మృతుడికి భార్య కవిత, కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె శాన్వి చందన ఉన్నారు.

కాంట్రాక్టు సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఏటూరునాగారం: ఏటూరునాగారం ఐటీడీఏ పరిధి గిరిజన మండలాల్లోని మాతాశిశు ఆరోగ్య ఎపిడమిక్ బృందంలో ఖాళీగా ఉన్న వైద్యాధికారి (సివిల్ అసిస్టెంట్ సర్జన్) పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న పీఓ అంకిత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీజోన్ -1 పరిధిలోని కాళేశ్వరం, బాసర, రాజన్న, భద్రాద్రి పరిధిలోని స్థానికత కలిగి ఉండాలన్నారు. వైద్యాధికారి సీఏఎస్ పోస్టుకు ఎంబీబీఎస్ పట్టభద్రుడై మెడికల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలన్నారు. 2024 జూలై 1 నాటికి 44 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఫిబ్రవరి 2వ తేదీన దరఖాస్తు ఫామ్‌తో సర్టిఫికెట్స్ జిరాక్స్‌ను జత చేసి ఐటీడీఏ ఆఫీస్‌లోని ఉప వైద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ర్యాంపుపై హొయలు..

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- ఎస్సార్‌లో కొనసాగుతున్న స్పార్కిల్–24 వేడుకలు

హసన్‌పర్తి: సరికొత్త ఫ్యాషన్ దుస్తులతో విద్యార్థులు ర్యాంపుపై హొయలొలికారు. హసన్‌పర్తి పరిధిలోని ఎస్సార్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న స్పార్కిల్–24లో భాగంగా రెండో రోజు వివిధ కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాషన్ దుస్తులతో ర్యాంపుపై క్యాట్ వాక్ చేశారు. ట్రెజర్ హంట్, లైవ్ బ్యాండ్, నృత్య ప్రదర్శనల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రోబో వార్స్, కోడ్ ఎర్ర వంటి సాంకేతిక విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సార్ యూనివర్సిటీ వీసీ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ లెఫ్టినెంట్ రాజేశ్వర్‌రావు, కో–కన్వీనర్ శ్రీకర్‌రెడ్డి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు



ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు



ర్యాంప్ వాక్ చేస్తున్న విద్యార్థులు

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ అతి చిన్న పెట్టుబడి రేపు అధిక రాబడి 121 చ॥గజాల ప్లాటు రూ. 2,40,000/– యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు- EMI కలదు. ప్లాటు ఉంటే ఆర్థిక ఎదుగుదల, ఆత్మధైర్యం. సెల్: 8179608180. [W-1220971]

SERVICES

BUSINESS OFFER

■ 18-28 సం॥ల యువతి యువకులకు,RS 49 K స్వల్ప పెట్టుబడిలో కల్ఫ్రాంచైజీతో పర్మినెంట్‌బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్@15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603 [HA-2583]

WANTED

■ సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నీచర్‌తో అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను (లేడీస్). సంప్ర. 8328620934. [W-1229397]

■ Govt (Regd) సంస్థ తరఫున Work చేయుటకు సొంత కంప్యూటర్ గలవారు కావలెను. ఇంటి దగ్గరే వర్క్ చేస్తూ 9 to 19K వరకు సంపాదించే అవకాశం. సెల్: 8977429273. [W-788986]

■ Urgent Requirement of Experienced Marketing and Sales Managers and senior executives with 5+years experience to promote Educational products and services to schools. Contact: 9502842233 / 9177244424. [HA-1793]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/- రూ॥ అదనపు లైను 60/- రూ॥ మాత్రమే 5% GST అదనము

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సెల్: 7702518530, 8019341329. [M-1233755]

■ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ : 18K. Ph: 9640258899, 9640468899 [H-793680]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167505]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ : 9010144453
వరంగల్ : 9705748198
నర్సంపేట : 9553955722
జనగామ : 9951602871
మహబూబాబాద్ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్ భూపాలపల్లి : 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా...

కాపర్ వైరు చోరీ ముఠా అరెస్టు, రిమాండ్



మహదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైరు చోరీకి పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ చోరీ వివరాలు వెల్లడించారు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో కాటారం మండలం గూడూరు గ్రామానికి చెందిన దుర్గం బాలరాజు, దుర్గం రాజబాపు, భూపాలపల్లి మండలం జంగేడ్ గ్రామానికి చెందిన చీమల ప్రవీణ్, భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన రావుల అనిల్, మహదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గోమాస దేవరాజు ముఠాగా ఏర్పడ్డారు. దీనికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వైర్ల చోరీలను ఎంచుకున్నారు. అనంతరం మహదేవపూర్, కాటారం, ఘన్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లోని ట్రాన్స్ ఫార్మర్ల నుంచి కాపర్ వైరు చోరీ చేశారు. ఈ క్రమంలో బొమ్మాపూర్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా గోమాస దేవరాజు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో అతడి ఆటోను తనిఖీ చేయగా అందులో కాపర్ వైరు లభించింది. దీనిపై విచారించగా ట్రాన్స్‌ఫార్మర్ల చోరీకి పాల్పడుతున్నట్లు దేవరాజు నేరం అంగీకరించారు. దీంతో ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ ముఠా నుంచి రెండు ఆటోలు, ద్విచక్రవాహనం, నాలుగు సెల్‌ఫోన్లు , 58 కిలోల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

ఖిలా వరంగల్: వరంగల్– నర్సంపేట రహదారిపై పోలీసుల విధులకు ఆటంకం, ట్రాఫిక్ ఇబ్బందులు కల్పించిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు మిల్స్‌కాలనీ పోలీసులు తెలిపారు. తేజావత్ బుజ్జి అనే మహిళను ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ చంద్ర చితకబాదారని ఆరోపిస్తూ గురువారం ఉదయం లేబర్ కాలనీ తెలంగాణ జంక్షన్ వద్ద బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కొందరు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో ద్వారా పోలీసు విధులు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగడంతో ఆరుగురు తేజావత్ ఫణికుమార్, భూక్య హుస్సేన్ నాయక్, మాలోతు బాలు నాయక్ ,అజ్మీరా వెంకట్, బానోత్ భాస్కర్, ప్రదీప్‌కుమార్‌పై కానిస్టేబుల్ జన్ను అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కాజీపేట: ఏడుగురు పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఈ మేరకు గురువారం రాత్రి కాజీపేట పట్టణంలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీకి చెందిన రాంచంద్రారెడ్డి ఇంట్లో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీనిపై సీఐ అల్లం రాంబాబు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించింది. ఇందులో తాళ్లపల్లి రవీందర్, గుర్రపు హంసారెడ్డి, గంగధర్ రాజు, చాతిళ్ల రవి, కన్నె శ్రీనివాస్, బొల్లెద్దు రాజేశ్వర్ రెడ్డి, ఎండీ ఖాజామోహినోద్దీన్‌ను అరెస్ట్ చేసి రూ.23,240 నగదు, స్కూటీ స్వాధీనం చేసుకుని కాజీపేట పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వివరించారు.

అమ్మవారికి లక్షపుష్పార్చన



హన్మకొండ కల్చరల్ : వరంగల్ ఎంజీఎం ఎదుట గల శ్రీరాజరాజేశ్వరీదేవి దేవాలయంలో గురువారం పుష్యమాసం పౌర్ణమి తిథిని పురస్కరించుకుని అమ్మవారికి లక్షపుష్పార్చన నిర్వహించారు. రాత్రి 7గంటలకు ఆలయ అర్చకులు యెల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో లలితాసహస్రనామాలు పఠిస్తూ అమ్మవారికి చామంతి, గులాబీ పూలతో పుష్పార్చన జరిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వర్‌రావు పర్యవేక్షించారు.

యథేచ్ఛగా జీరో దందా!

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో రోజురోజుకూ పడిపోతున్న మిర్చి ధరలు

- నాణ్యత ఉన్నా.. నజర్ పెట్టని అధికారులు
- మార్కెట్‌లో సెగ్మెంట్ల వారీగా దోపిడీ
- దళారులతో ఇష్టానుసారంగా ధరల నిర్ణయం
- ట్రేడర్లు చెప్పిన ధరలకే విక్రయిస్తున్న వైనం



మార్కెట్‌కు అమ్మకానికి వచ్చిన మిర్చి

వరంగల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి జీరో దందా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది మిర్చి ధరలు రోజురోజుకూ పడిపోతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మిర్చి సీజన్‌లో మార్కెట్‌కు వచ్చే సరుకు పెరుగుతున్న కొద్ది ధరలు పడిపోవడం వెనుక దళారుల హస్తం ఉందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. డిసెంబర్ నుంచి సీజన్ ప్రారంభం కాగా సంక్రాంతి పండుగ పోగానే మిర్చిని రైతులు పెద్ద మొత్తంలో మార్కెట్‌కు తరలిస్తున్నారు. జెండా పాట ఒక్కటి పెట్టి మిగిలిన సరుకులకు ట్రేడర్స్‌కు సంబంధించిన సిబ్బంది చెప్పిన ధరకు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. నాణ్యతా ప్రమాణాలను గుర్తించేందుకు సరైన సాంకేతిక పరిజ్ఞానం లేక పోవడంతో మిర్చి ధరల నిర్ణయంలో మార్కెటింగ్ అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తగ్గుముఖం పడుతున్న ధరలు

డిసెంబర్ నుంచి మార్కెట్‌కు కొత్త మిర్చి రాక మొదలైంది. సెలవులు మినహా ప్రతీరోజు 3 వేల నుంచి 5వేల లోపు మిర్చి బస్తాలు మార్కెట్‌కు రాగా జనవరి 2వ తేదీ నుంచి 10 వేలకు పైగా మిర్చి బస్తాలు వస్తున్నాయి. ఈ నెల 8వ తేదీన మార్కెట్‌లోని యార్డుకు సుమారు 12 వేల బస్తాలు వచ్చాయి. ధర నిర్ణయం కోసం జెండా పాట నిర్వహించగా తేజ రకం మిర్చి క్వింటాల్‌కు రూ.20,100 ధర పలికింది. ధర నిర్ణయం కావడంతో యార్డుల్లో ఉన్న మిర్చి వద్దకు వచ్చిన ట్రేడర్లు తేజ క్వింటాల్‌కు రూ.17వేల నుంచి రూ.12 వేల వరకు చెల్లిస్తామని చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మార్కెట్ ఎదుట బైఠాయించిన విషయం విధితమే. దీంతో మార్కెటింగ్ అధికారులు వచ్చి సుమారు రెండు గంటల పాటు రైతులతో చర్చలు జరిపినప్పటికీ ధరల్లో ఎలాంటి మార్పు లేకున్నా అడ్తిదారులు చెప్పిన ,ధరలకు విక్రయించి వెళ్లిపోయారు. ఇంత జరుగుతున్న మార్కెట్ కమిటీ, మార్కెట్ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు.

ప్రత్యేక బృందాలు పర్సంటేజీలకేనా..

మార్కెట్‌లో జీరో దందా సాగుతోందని పత్రికలు, మీడియాల్లో కథనాలు రావడంతో మార్కెటింగ్‌శాఖ అధికారులు మిర్చి యార్డుల్లో సెగ్మెంట్‌ల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు మిర్చి రకాల వారీగా వచ్చిన యార్డుకు వచ్చి సరుకుకు లాట్ ఐడీలను ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా ఇచ్చిన లాట్ ఐడీలకు సంబంధించిన సరుకు కాంటాలు వేశారా.. విక్రయం జరిగిందా.. ఈ సరుకులో ఎన్ని బస్తాలు కోల్డ్‌స్టోరేజీకి పోయాయి.. ధర గిట్టుబాటు లేకుండా ఎన్ని వాపస్ పోయాయి.. అన్న విషయాలను పరిశీలించకుండా వదిలేస్తున్నట్లు సమాచారం. యార్డుకు వచ్చిన సరుకులో 20 శాతానికి పైగా బస్తాలు జీరో అమ్మకాలు జరుగుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. సెగ్మెంట్‌ల వారీగా ఖరీదుదారులతో ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం సరుకును బయటకు పంపిస్తున్నట్లుగా తెలుస్తోంది. జీరోలో బయటకు వెళ్లిన బస్తాల లెక్కన సహకరించిన మార్కెట్ సిబ్బందికి ట్రేడర్స్ నజరానాలు సమర్పిస్తున్నారని తెలిసింది.

సిండికేట్ అయ్యారు..



మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్ కావడంతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఐదు ఎకరాలు వేశా. ఎకరాకు మూడు నుంచి ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. గత ఏడాది వండర్‌హాట్ క్వింటా రూ. 37వేలకు అమ్మాను. ఇప్పుడు కేవలం రూ.14వేలకు కొంటున్నారు. అకాల వర్షాలతో వారానికి రెండు సార్లు మందులు కొట్టాల్సి వస్తుండడంతో పెట్టుబడి పెరిగింది. దిగుబడి తక్కువ రావడం.. ధరలు పడిపోవడంతో అప్పులు మిగిలిపోతున్నాయి.

– నాగిరెడ్డి, ఏడూళ్ల బయ్యారం, ఖమ్మం

ధరలు తగ్గిస్తున్నారు..



జెండా పాటలో నిర్ణయించిన ధరలు అమలు కావడం లేదు. ఏదో ఒక సాకు చూపుతూ ధరలు తగ్గిస్తున్నారు. తేజ నాలుగు క్వింటాళ్లు తెచ్చాను. క్వింటాకు రూ.14వేలు చెల్లించారు. గత ఏడాది తేజ రకం రూ.24 వేలకు అమ్మగా ఇప్పుడు రూ.14వేలకే అమ్మాల్సి వస్తోంది. ట్రేడర్స్ చెప్పిన ధరలకే అమ్మాల్సి వస్తుంది.

– రాజిరెడ్డి, రేగుంట గ్రామం, మల్లాపూర్ మండలం జగిత్యాల

ప్రణాళికతో ముందుకు పోదాం

- ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ రఘునాథరావు
- మేడారం జాతరపై సమీక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రఘునాథరావు

హన్మకొండ: ప్రణాళికతో ముందుకు వెళ్తూ మేడారం జాతరను విజయవంతం చేద్దామని అధికారులు, ఉద్యోగులకు ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ కె.రఘునాథరావు పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ ములుగు రోడ్డులోని టీఎస్ ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో మేడారం జాతరపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే శ్రీసమ్మక్క–సారలమ్మ జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివస్తారని, వారిని క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత ఆర్టీసీపై ఉందన్నారు. ప్రతీ అధికారి, ఉద్యోగి జాగ్రత్తగా విధులు నిర్వర్తించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ప్రత్యేక బస్సులు నడిపే పాయింట్ల వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, బస్సులు కండీషన్‌గా ఉండేలా చూడాలన్నారు. జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలత, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.అర్పిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్‌లు శ్రీమాధవరావు, కేశరాజు భానుకిరణ్, అకౌంట్స్ ఆఫీసర్ ఆర్.లావణ్య, డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ

- టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

హన్మకొండ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ప్రజా ఆయుధమన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు కలిగిన వారంత ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం సీఎండీ వరుణ్ రెడ్డి.. అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బి.వెంకటేశ్వర రావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్ రెడ్డి, వి.తిరుపతిరెడ్డి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్దన్, సీజీఎంలు టి.సదర్ లాల్, టి.మధుసూదన్, వి.మోహన్ రావు, సి.ప్రభాకర్, రాజు చౌహాన్, అశోక్, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

రాజ్యాంగం.. దేశ రక్షణ కవచం

- ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి



సద్భావన ర్యాలీలో పాల్గొన్న హరికోట్ల రవి, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

హన్మకొండ : రాజ్యాంగం.. దేశ రక్షణ కవచమని ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం, ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ మాల మహానాడు, కుల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వరంగల్ ములుగు రోడ్డు క్రాస్‌లోని జ్యోతిబా పూలే విగ్రహం నుంచి హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ సద్భావన ర్యాలీ నిర్వహించారు. ముందు జ్యోతిబా పూలే విగ్రహానికి ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి, జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుదాకర్, ప్రజాసంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికోట్ల రవి మాట్లాడుతూ భారత్.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. అంబేడ్కర్ తన భుజస్కంధాలపై బాధ్యత వేసుకుని దేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించారన్నారు. ప్రపంచ మేధావి అంబేడ్కర్ అన్నారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ గ్రామగ్రామాన రాజ్యాంగం గొప్పతనం వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, ప్రజా సంఘాల నాయకులు క్రాంతి, ప్రవీణ్, వెంకన్న, అంకేశ్వరపు రామచందర్, బొల్లం రాంకుమార్, బి.నాగరాజు, ఉదయ్ పాల్గొన్నారు.

ప్రతిభకు గుర్తింపు

- టీఎస్ఎస్పీ ఏఆర్ఎస్సైకి ఎంఎస్ఎం అవార్డు
- కమలాపూర్ మండలవాసికి ఐపీఎం పురస్కారం
- ప్రస్తుతం మల్కాజిగిరి ఏసీపీగా పనిచేస్తున్న నరేశ్‌రెడ్డి



ఏసుపాదం



ఏసీపీ పింగిళి నరేశ్‌రెడ్డి

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో ఏఆర్ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గండిపూడి ఏసుపాదానికి మెడల్ ఫర్ మెరిటోరియస్ (ఎంఎస్ఎం) అవార్డు దక్కింది. వరంగల్ ఆర్టీఏ జంక్షన్ సమీప కాలనీకి చెందిన ఏసుపాదం.. 1983లో టీఎస్ఎస్పీ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి ఏఆర్ఎస్సై స్థాయికి ఎదిగారు. ఇండియా డైరెక్టర్ ఆఫ్ జనరల్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో అవార్డులను గురువారం ప్రకటించారు. అవార్డు దక్కేందుకు పూర్తి సహకారం అందించిన టీఎస్ఎస్పీ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డితోపాటు రాష్ట్ర పోలీస్‌శాఖ అధికారులకు ఏసుపాదం కృతజ్ఞతలు తెలిపారు.

'ఐపీఎం'కు ఏసీపీ నరేశ్‌రెడ్డి ఎంపిక

కమలాపూర్: మల్కాజిగిరి ఏసీపీగా పని చేస్తున్న హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లికి చెందిన పింగిళి నరేశ్‌రెడ్డి ఇండియన్ పోలీస్ మెడల్(ఐపీఎం)కు ఎంపికయ్యారు. పింగళి పురుషోత్తంరెడ్డి–వసుమతి దంపతుల కుమారుడైన నరేశ్‌రెడ్డి పోలీస్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అనంతరం ఖమ్మం జిల్లా కొనిజెర్ల మండల ఎస్సైగా మొదటి పోస్టింగ్ పొందారు. ఆ తర్వాత మణుగూరు, మోతుగూడెం, ఇల్లందు, అశ్వరావుపేట, ఖమ్మం వన్, త్రీ టౌన్, మధిర, సత్తుపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ ఎస్సైగా, మహబూబాబాద్ సీఐగా, ఖమ్మం ట్రాఫిక్ సీఐగా, ఆ తర్వాత బేగంపేట ఏసీపీగా, సీఐడీ, ఇంటెలిజెన్స్, హ్యూమన్ రైట్స్‌లో పనిచేశారు. నరేశ్‌రెడ్డి పని చేసిన ప్రతి చోటా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా పోలీస్ శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా, తాను ఎక్కడ పని చేసినా, రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వర్తిస్తూ వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్న నరేశ్‌రెడ్డి 1999లో సేవా పథకం, 2010లో ఉత్తమ సేవా పథకం, 2019లో మహోన్నత సేవా పథకంతో పాటు మరెన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. నరేశ్‌రెడ్డి చేసిన సేవలను గుర్తించిన పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్‌కు సిఫార్సు చేయగా ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. భారత స్వాతంత్య్ర దినోత్సవం ఆగస్టు 15న నరేశ్‌రెడ్డి ఢిల్లీలో ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోనున్నారు. నరేశ్‌రెడ్డి ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికవడం పట్ల కుటుంబ సభ్యులు, కమలాపూర్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వెయ్యేళ్లు నిలిచేలా కల్యాణ మండపం

- ప్రారంభానికి ప్రధాని మోదీ వచ్చే అవకాశం
- కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్ యదుబిర్‌సింగ్ రావత్
- వేయిస్తంభాల దేవాలయం, కల్యాణ మండపం పనుల పరిశీలన



కల్యాణ మండపం పనులు సమీక్షిస్తున్న డైరెక్టర్ జనరల్ యదుబిర్‌సింగ్ రావత్, అధికారులు

హన్మకొండ కల్చరల్ : కల్యాణ మండపం పనుల్లో కొంత జాప్యం జరిగినా నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ.. కట్టడం వెయ్యేళ్లు నిలిచేలా నిర్మించాలని కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్ యదుబిర్‌సింగ్ రావత్ అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని చారిత్రాత్మక శ్రీరుద్రేశ్వరస్వామి వారి వేయి స్తంభాల దేవాలయాన్ని యదుబిర్‌సింగ్ రావత్ సందర్శించారు. ఆయన వెంట కేంద్ర పురావస్తుశాఖ అడిషనల్ డైరెక్టర్ జాన్‌విజ్ శర్మ, డైరెక్టర్ రాంజి నిగమ్, రీజినల్ డైరెక్టర్ పాఠక్, హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ స్మిత ఎస్.కుమార్, ఇంజనీర్ కృష్ణచైతన్య ఉన్నారు. వారికి ఈఓ వెంకటయ్య, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం రుద్రేశ్వరస్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఉపేంద్రశర్మ, అర్చకులు యదుబిర్‌సింగ్ రావత్‌కు, అధికారులకు స్వామివారి శేషవస్త్రాలు, మహదాశీర్వచనం అందజేశారు. అనంతరం వారు దేవాలయం కల్యాణ మండపం పనులను పరిశీలించారు. స్థపతి శివకుమార్, పురావస్తుశాఖ జిల్లా అధికారి మల్లేషంను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థపతి శివకుమార్ మాట్లాడుతూ ఇంకా ఎనిమిది స్తంభాలు పూర్తిగా అమర్చి పైకప్పు ఏర్పర్చాల్సి ఉందన్నారు. దీంతో పనులు పూర్తవుతాయని, మార్చిలో ప్రారంభానికి సిద్ధమవుతుందని అన్నారు. మల్లేషం మాట్లాడుతూ త్రికూటాలయం చుట్టూ కింది భాగంలో రెండు లేయర్లు పైకి తీయాల్సిన అవసరం ఉందని, కల్యాణ మండపం త్వరితగతిన పూర్తిచేసి గార్డెన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉపేంద్రశర్మ మాట్లాడుతూ ఈ దేవాలయాన్ని హిందూ మాన్యుమెంట్‌గా గుర్తించాలని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా దేవాలయంలో జరిగే ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించకుండా రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా యదుబిర్‌సింగ్ రావత్ మాట్లాడుతూ కల్యాణ మండపం ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అందుకే తాను పనులను పూర్తిస్థాయిలో సమీక్షించేందుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, ప్రొఫెసర్ పాండురంగారావు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతోనే వృద్ధురాలి మృతి

- మృతురాలి బంధువుల ఆరోపణ
- సీపీఎం ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట ఆందోళన
- మృతురాలిది సూర్యాపేట జిల్లా మద్దిరాల



నాయకులను నిలువరిస్తున్న పోలీసులు

రామన్నపేట : వైద్యుల నిర్లక్ష్యంతోనే వృద్ధురాలు మృతి చెందిందని ఆరోపిస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. మృతురాలి బంధువుల కథనం ప్రకారం ఈనెల 20వ తేదీన సూర్యాపేట జిల్లా మద్దిరాలకు చెందిన రాంపాక భద్రమ్మ ఇంట్లో కాలుజారి కింద పడింది. చికిత్స నిమిత్తం వరంగల్‌లోని బాలాజీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. వెంటనే ఆస్పత్రిలో వైద్యుడు పరిశీలించి తుంటి విరిగిందని నిర్ధారించారు. కాగా, ఆపరేషన్‌కు సహకరించడం లేదని భద్రమ్మ కాళ్లు, చేతులు కట్టి వేసి మత్తు ఇంజక్షన్ వేసి సిజేరియన్ చేశారు. దీంతో కోమాలోకి వెళ్లిన భద్రమ్మ మూడు రోజులైనా స్పృహలోకి రాకపోవడంతో డాక్టర్లను బంధువులు మందలించారు. ఇంకో ఇంజక్షన్ వేస్తే కోలుకుంటుందని చెప్పి సిబ్బందితో వేయించారు. దీంతో 25వ తేదీన తెల్లవారుజామున భద్రమ్మ మృతి చెందిందని, ఆమె మృతదేహం తీసుకెళ్లాలని డాక్టర్లు తెలిపారు. దీంతో ఆపరేషన్ సమయంలో మోతాదుకు మించి మత్తు ఇచ్చి భద్రమ్మను బలిగొన్నారని, బాలాజీ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులతో కలిసి బంధువులు ఆందోళన చేపట్టారు. వెంటనే డీఎంహెచ్‌ఓ స్పందించి ఆస్పత్రిని సీజ్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం నాయకుల డిమాండ్ చేశారు. కాగా, ఆందోళనతో ఆస్పత్రి ఎదుట ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు వారి నిలువరించే ప్రయత్నం చేశారు. నాయకులు సింగారపు బాబు, సాంబమూర్తి, ప్రశాంత్, చరణ్, వలీ, నవీన్, సాయికుమార్, దీప, వినోద, మంజుల, ఉదయ్, అలివేలు, రజిని, సరిత పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీల ముఠా అరెస్టు

- 268 కిలోల దేవతామూర్తుల పంచలోహ విగ్రహాలు, నగదు స్వాధీనం
- ఏడుగురిపై కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన పోలీసులు



చోరీకి గురైన ఆలయాల విగ్రహాలను చూపుతున్న పోలీసులు

తొర్రూరు: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో విగ్రహాలను అపహరిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. పలు కేసుల్లో నిందితులైన వీరి నుంచి 268 కిలోల బరువైన పలు దేవతామూర్తుల పంచలోహ విగ్రహాలు, రూ.60 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ వెంకటేశ్వరబాబు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ ప్రాంతానికి చెందిన ఆవుల సంజీవ, నాగిళ్ల నాగరాజు, ఎడ్ల వెంకటమ్మ, ఎడ్ల పున్నమ్మ, నాగిళ్ల దుర్గ, గోపగాని రాజమ్మ అదే ప్రాంతంలో బొగ్గు లారీల్లో లోడింగ్ పనులకు వెళ్లేవారు. పనులు లభించని సమయాల్లో ప్లాస్టిక్ సామాన్లు సేకరించి వాటిని విక్రయించి జీవనం సాగించేవారు. ఈ పనుల ద్వారా వచ్చే అరకొర మొత్తం జీవనానికి సరిపోకపోవడంతో సులభ పద్ధతిలో డబ్బు సంపాదించే మార్గాలు అన్వేషించారు. తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడడం ప్రారంభించారు. ఈ క్రమంలో వారిపై నల్లగొండ జిల్లా కేతిపల్లి, కట్టంగూరు, తుంగతుర్తి పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు కావడంతోపాటు కొంతకాలం జైలుకెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం కూడా వారి తీరు మారలేదు. సొంత ప్రాంతంలో చోరీలకు పాల్పడితే పట్టుబడుతున్నామని భావించి గతేడాది జూన్‌లో తొర్రూరు డివిజన్ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తున్నట్లు నటిస్తూ ఆలయాల్లో చోరీలకు తెరతీశారు. తొర్రూరు మండలం మాటేడు వేణుగోపాలస్వామి ఆలయం, అమ్మాపురంలోని సీతారామస్వామి ఆలయం, దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, మరిపెడ మండలం గుండెపుడిలోని సీతారామస్వామి ఆలయాల్లో విలువైన దేవతామూర్తుల పంచలోహ విగ్రహాలను చోరీ చేశారు. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ శివారు, జమ్మికుంట తండాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి 45 కిలోల కాపర్ వైరు అపహరించారు. సదరు ఆలయ సామగ్రి, కాపర్ వైరును నల్లగొండ జిల్లా కేతేపల్లికి చెందిన చింతల పుల్లారావుకు విడతల వారీగా విక్రయించారు. పలు ఆలయాల నిర్వాహకులు ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. నిందితులనుంచి 268 కిలోల గరుడ వాహనం, అశ్వ వాహనం, ఆంజనేయస్వామి విగ్రహం, ఇత్తడి గొడుగు, దివిటీలు, ఇత్తడి చెంబులు, హనుమంతుడి వాహనం, 45 కిలోల కాపర్ వైరు, రూ.60 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు వినియోగించిన ఆటో ట్రాలీని సీజ్ చేశారు. చోరీలకు పాల్పడిన ఆరుగురిపై, సదరు సామగ్రి కొనుగోలు చేసిన దుకాణదారుపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. సమావేశంలో తొర్రూరు, మరిపెడ సీఐలు సత్యనారాయణ, లావుడ్యా రాజు, ఎస్సైలు జగదీష్, తాహెర్ బాబా, రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

హసన్‌పర్తి మండలం పైడిపల్లిలోని ఓ వ్యవసాయ పొలంలో కొంగల సందడి





జోరుగా.. హుషారుగా

హనుమకొండ జిల్లాలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. రైతులు గొర్రుకొట్టడం, దున్నకాల్లో మునిగితేలారు. మరికొన్ని చోట్ల నాట్లు పడుతున్నాయి. రైతులు ఒకవైపు పొలం దున్నుతుండగా మరోవైపు ఆహారం కోసం కొంగలు 'జపం' చేస్తున్నాయి. ఈ దృశ్యాలను సాక్షి తన కెమెరాలో బంధించింది.

– సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, హనుమకొండ



నాటు విరామ సమయంలో భోజనం చేస్తున్న మహిళా కూలీలు